APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 04-04-2025 | సంపుటి : 15 | సంచిక : 248 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు 2లో



థాయ్‌లాండ్, శ్రీలంకలో మోడీ పర్యటన 2లో

# స్టేట్ సర్కార్‌కు షాక్

- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సీరియస్
- చెట్ల నరికివేతపై అత్యున్నత ధర్మాసనం ఆగ్రహం
- చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారని మండిపాటు
- ఎలాంటి పనులు చేపట్టవద్దని ప్రభుత్వానికి సూచనలు
- తెలంగాణ సీఎస్‌ను ప్రతివాదిగా చేర్చాలని ఆదేశాలు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా 2వ పేజీలో...





## ఇక అంతిమ తీర్పు!

- పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కేసు
- అత్యున్నత న్యాయస్థానంలో ముగిసిన వాదనలు
- తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు.



దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరఫున

మిగతా 2వ పేజీలో...

## హైకోర్టులోనూ అంతే..!

- తదుపరి ఆదేశాల వరకు పనులపై నిషేధం
- ఈ నెలకు 7కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. 2లో

## హెచ్‌సీయూ భూములపై మొండి వైఖరి వీడాలి

- హైకోర్టు చీవాట్లు పెడుతున్నా.. రేవంత్ బుద్ధి మారటం లేదు
- మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్- నీలగిరివార్త :**



హెచ్‌సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరిని వీడనాడాలని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ హై కోర్టు చీవాట్లు పెడుతున్నా రేవంత్ ప్రభుత్వం తీరు మారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం అంటే బాస్ కాదు

మిగతా 2వ పేజీలో...

## సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి

- మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీ-యూ భూముల

మిగతా 2వ పేజీలో...

# రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

- ఉరుములు,మెరుపులతో భారీ వాన
- పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
- అధికారులను అప్రమత్తం చేసిన సిఎం రేవంత్
- నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమ-యత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచి పోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్

మిగతా 2వ పేజీలో...

# కృష్ణా జిల్లాలో మైగ్రేంట్ కింగ్స్ బడా స్కామ్!

- కృత్తివెన్ను పై దండయాత్ర!
- మడ అడవుల్లో విధ్వంసం. పర్రల్నీ వీడని ఖబ్జాదారులు
- తాజాగా 300 ఎకరాల్లో వాలిన చేపల గద్దలు
- అనునిత్యం ఆపన్నుల ఆకలి తీర్చే జల పుష్పాల సందడిలో అలజడి
- అసైన్డ్ భూముల్లో అక్రమచెరువుల తవ్వకాల వెనుక ఆసక్తికర కథ?
- ఈ కథ వింటే విస్తుపోయే విషయాలు పగలబడి నవ్వుతున్న నిజాలు.
- కళ్లు మూసుకున్న మత్స్యశాఖ. మామూళ్ల మగతలో అటవీశాఖ
- అటవీశాఖ మంత్రి లోకేశ్ రెడ్ బుక్ శరణ్యమా?
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- తాజాగా కృత్తివెన్నుపై దండయాత్ర
- మడ అడవుల్లో విధ్వంసం. పర్రల్నీ వీడని ఖబ్జాదారులు.



**బ్యూరో చీఫ్ - నీలగిరివార్త :**
కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలంలో నిడమర్రు పంచాయతీ గరిసపూడి, పంచాయతీ శివారు తాడివెన్ను గ్రామాల్లో ప్రభుత్వానికి చెందిన అసైన్డ్ భూముల్లో భీమవరం గద్దలు వాలిపోయాయి. ఇక్కడ లేదు. అక్కడ లేదు. సముద్ర ఆటుపోట్ల నీటికి చిరునామా పర్రనూ ఆక్రమించి వందల ఎకరాల్లో అక్రమ చెరువుల తవ్వకాన్ని ప్రారంభించారు అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం తాడివెన్ను రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 44 లో 1047 ఎకరాల ప్రభుత్వం భూమి ఉంది. ఇది ఒక పర్ర సముద్రం ఆటుపోట్లతో ఎల్లకాలమూ నీరు పలకరిస్తుంది. నిత్యం ఆపన్నుల ఆకలి తీర్చే జల పుష్పాల సందడి సర్వసాధారణం. ఇక సముద్ర ఆటుపోట్లకు చేపల మాఫియా బ్రేక్ వేస్తోంది. చుట్టు కట్టలు నిర్మిస్తోంది. ఇప్పటికి సుమారు 300 ఎకరాలపై కన్ను వేసింది. ఎక్కడో చేపల సామ్రాట్టుల చేపట్టిన ఈ దండయా-త్రకు ఎవరు సహకరిస్తున్నారు. ఇలాంటి దందాలకు లోకల్ హీరోల సహకారం అత్యవసరం. ఏమి జరిగిందో ? ఈ భూ పందేరానికి మార్గం సుగమం అయ్యింది. నెల రోజులుగా పాటు, పోటు నీటి భూముల్ని చేపల చెరువుల తవ్వకాల కోసం నీళ్లు ఎండగడుతున్న రెవెన్యూ అధికారులు కిమ్మనలేదు. ఇది ప్రభుత్వం భూమి అని స్పష్టంగా కనిపిస్తున్నా భగవద్గీతగా భావించే ఆర్ ఎస్ ఆర్ సైతం ఈ భూమిని ప్రభుత్వం భూమి

మిగతా 2వ పేజీలో...

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రాజీనామా హెచ్చరిక!

- మంత్రి పదవుల పంచాయతీ మరింత సుదీర్ఘంగా సాగుతుందా?
- ఆశావహులు ఎక్కువగా ఉండి ఎవరూ వెనక్కితగ్గకపోవటమేనా?
- ఇతర సామాజికవర్గాల్లో ఈ పోటీ అంతగా కన్పించని పరిస్థితి?
- రెడ్డి వర్గంలో పోటీ ప్రధాన అంశంగా మారిన నేపథ్యం?

**బ్యూరో చీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ లో మంత్రి పదవుల పంచాయతీ సుదీర్ఘంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదిగో విస్తరణ? అదిగో విస్తరణ? అంటున్నారు కానీ రెడ్డి వర్గంలో పోటీ ప్రధాన అంశంగా ఒక్క అడుగు ముందుకు




పడటం లేదు. దీనికి కారణం ఆశావహులు ఎక్కువగా ఉండటం ఎవరూ వెనక్కి తగ్గే అవకాశాలు లేకపోవడమే. ఇతర సామాజికవర్గాల్లో ఈ పోటీ అంతగా లేదు. ధిక్కరించేవారూ

మిగతా 2వ పేజీలో...

## వక్ఫ్ బోర్డు తీరుపై హైకోర్టు ఆగ్రహం

- ఖురాన్ స్ఫూర్తికి విరుద్ధమన్న జడ్జి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుపై చర్చ జరుగుతున్న వేళ దాని తీరుపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. దివ్య ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని జస్టిస్ నగేశ్ భీమపాక ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్త-ర్వులను వక్ఫ్ బోర్డు అమలు చేయక పోవడంపై సీరియస్ అయ్యారు. పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పనిచేయట్లేదని జస్టిస్ నగేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్‌లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక ఉటంకించారు. పాదరక్షలు విడిచి ఖురాన్‌లోని అంశాలు చదివి వినిపించారు. అలాగే పిటిషనర్లు సైతం ఖురాన్ స్ఫూర్తిని మరిచిపోయారని వ్యాఖ్యానించారు. వక్ఫ్‌బోర్డుపై హైకోర్టులో గతేడాది పలు పిటిషన్లు



దాఖలు అయ్యాయి. ముఖ్యంగా ఇబాదత్‌ఖానాను స్వాధీనం చేసుకోవాలని పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు. అయితే

మిగతా 2వ పేజీలో...

## డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగం!

- అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు అనుమతి
- ప్రీమియం హోటళ్ల బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు
- మీడియా నూతన అక్రిడేషన్ల నిబంధనలకు ఆమోదం
- ఎపి కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ

**అమరావతి- నీలగిరివార్త :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. విద్యుత్ శాఖలో రూ.710 కోట్ల రుణం కోసం హడ్కోకి ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సాగర్ ఎడుమ కాలువ



రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో త్రీస్టార్ సహా ఇతర ప్రీమియం హోటళ్ల అభివృద్ధికి బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల్లో వివిధ జీవోల రేటిఫికేషన్‌కు కూడా ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మీడియా అక్రిడేషన్ల

మిగతా 2వ పేజీలో...

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం
4-4-2025




## చిలకలదోన్ గ్రామ ఇనాం భూములను కబ్జాకు ప్రయత్నం చేస్తున్న ఓ వ్యక్తి

**- తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన ఏపీ ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు నేపాల్**



మంత్రాలయం నీలగిరి వార్త

మంత్రాలయం మండలం చిలకలడోన్ గ్రామంలో ఒక్క వ్యక్తి సర్వే నంబర్ 62 లక్ష్మమ్మ అవ్వ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి గల భూములను కబ్జాకు పాల్పడుతున్నారని తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన ఏపీ ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల అధికారులు అక్రమ దారుల దగ్గర ముడుపులు తీసుకోని ఫేక్ మరణ ధ్రువీకరణ పత్రాలను మరియు ఫేక్ ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్లును పెట్టి అక్రమంగా ఇనాం భూములను కబ్జా కోరుల చేతుల్లో పెడుతున్నారాని తెలిపారు. అధికారులకు ముడుపులు ఇచ్చి అక్రమంగా పనులు చేసుకొని వారి అబ్బా సంపాదించినా సొమ్ము లా ఎగరేసుకు పోతున్నారని, ఇలాంటి వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఇలాంటి వారిపై ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్ పిఎస్ నాయకులు ఈమానిల్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో భూకంపాలు వచ్చే ప్రదేశాలు వెల్లడించిన నిపుణులు..



కూకట్ పల్లి ఏప్రిల్3 నీలగిరి వార్త

మయన్మార్ లో భూకంపం సంభవించి వేలాది మంది ప్రజలు మృత్యువాత పడి వందలాది మంది గల్లంతైన విషయం తెలిసిందే. కాగా మన భారతదేశంలో కూడా భూప్రకంపనలు సంభవించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతాలు 9 తీవ్రతతో భూకంపాలు వచ్చే జోన్ పరిధిలో ఉన్నాయి.అని ఢిల్లీ, హరియాణా, మహారాష్ట్రలో 8, రాజస్థాన్, కొంకణ్ తీరంలో 7, కర్ణాటక, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఒడిశా, మధ్యప్రదేశ్ లో 7 కంటే తక్కువ తీవ్రతతో భూకంపాలు సంభవించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## హైదరాబాదులో భారీ వర్షం ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం



కూకట్ పల్లి ఏప్రిల్ 3 నీలగిరి వార్త

తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగరాన్ని వర్షం ముంచెత్తింది. ఏప్రిల్ 3న మధ్యాహ్నం 2 గంటలకు వాతావరణం ఒక్కసారిగా చల్లబడి నగరంలోని పలు చోట్ల భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై వరద నీరు నిలిచిపోవడంతో.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉదయం నుంచి నగర వ్యాప్తంగా ఎండ దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఉన్నట్టుం ఆకాశం మేఘావృతమైంది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో భారీ వర్షం కురిసింది.పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, మెహిదీపట్నం, లక్డీకాపూల్, బేగంపేట్, హుస్సేన్ సాగర్, సికింద్రాబాద్, తార్నాక, ఎల్‌బీనగర్, హబ్సిగూడ కూకట్ పల్లి బాలానగర్ జీడిమెట్ల షాపూర్ నగర్ తో పాటు పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత కొన్ని రోజులుగా వేసవి ఎండల వేడితో ప్రజలు సతమతమవుతున్న వేళ.. మారిన వాతావరణం కాస్త ఉపశమనం కలిగించింది. తెలంగాణ, కోస్తా, మహారాష్ట్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఈ ఉపరితల ఆవర్తన ద్రోణి కారణంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో భారీ వర్షం కురిసింది. అలాగే దీని ప్రభావంతో పలు జిల్లాల్లో చల్లని వాతావరణం నెలకొంది. వాతావరణ శాఖ అంచనా మేరకు వచ్చేనాలుగు రోజుల పాటు నిర్మల్, నిజామాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లోను మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.రానున్న నాలుగు రోజులు కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ అధికారులు సూచించారు.

## ఎల్బీనగర్ నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు రావాలని జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించిన మధుయాష్కిగౌడ్



ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్3): రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గురువారం కలిశారు. ఎల్బీనగర్ నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై మంత్రి గారితో చర్చించారు. అంతేకాకుండా ఎల్బీనగర్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఈనెల 7న నియోజకవర్గానికి వస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ , నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , దాము మహేందర్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# శాంతి చర్చల కమిటీకి, దేశ ప్రజలకు విజ్ఞప్తి

### లేఖ విడుదల చేసిన మావోయిస్టులు





నీలగిరి వార్త ఏప్రిల్ 3

మధ్యభారతంలో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలి, భారత ప్రభుత్వం- సీపీఐ (మావోయిస్టు) బేషరతుగా కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలి' అనే అంశంపై హైదరాబాద్ లో శాంతి చర్చల కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. నేటి స్థితిలో శాంతి చర్చల కమిటీ ఏర్పాటును, అది శాంతి కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడాన్ని మేము స్వాగతిస్తున్నాం.అని ఈ సందర్భంగా, శాంతి చర్చల పట్ల మా పార్టీ వైఖరిని తెలియజేస్తున్నాం.అని మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరిట పత్రికా కార్యాలయాలకు లేక విడుదల అయింది.2024 జనవరిలో, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ కేంద్ర ప్రభుత్వం, విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 'కగార్' పేరుతో విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాల ప్రజలపై ప్రతిఘాతక యుద్ధాన్ని ప్రారంభించాయి. ఆ సమయంలో ప్రజల్ని మోసగించడానికి ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి/హోంమంత్రి విజయ్ శర్మ 'మా ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపడానికి సిద్ధమే. మావోయిస్టులు చర్చలకు రావాలి' అని పదే పదే ప్రకటనలు చేసాడు. ఆ సందర్భంగా మా పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ వికల్ప్ రెండు సార్లు మా పార్టీ శాంతి చర్చలకు సిద్ధమేనని తెలియజేసాడు. శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయడం కోసం, 'కగార్' పేరుతో ఆదివాసీ ప్రజానీకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని, బస్తర్ ప్రాంతంలో మోహరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సాయుధ బలగాలను బ్యారక్ లకే పరిమితం చేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదన చేసాడు. ఈ ప్రతిపాదన పట్ల స్పందించకుండా, జవాబు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 15 నెలలుగా విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాలన్నింటా, ముఖ్యంగా ఛత్తీస్ గఢ్ లో ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని తీవ్రంగా కొనసాగిస్తున్నాయి. ఈ యుద్ధంలో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 400కు పైబడిన సంఖ్యలో మా పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికి చెందిన వివిధ స్థాయిల కమాండర్లను, సభ్యులను, సాధారణ ఆదివాసీ ప్రజానీకాన్ని హత్య చేసాయి. ఇందులో 1/3 సంఖ్యలో సాధారణ ఆదివాసీ ప్రజలు హత్య చేయబడ్డారు. విప్లవోద్యమ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాలు వేలాది మందిని అరెస్టులు చేసి అక్రమ కేసులు మోపి జైళ్ల పాల్జేస్తున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకం ప్రకారమే సాధారణ ప్రజానీకాన్ని హత్య చేస్తున్నాయి. చుట్టివేసి చంపివేసే (కార్డన్ అండ్ కిల్) ఆపరేషన్లలో చిక్కుకుంటున్న మా పార్టీకి, పీ.ఎల్.జీ.ఏ.కు చెందిన నిరాయుధ సభ్యులను, గాయపడి శత్రు సాయుధ బలగాలకు చిక్కిన సభ్యులను అమానవీయ చిత్రహింసలకు గురిచేసి హత్య చేస్తున్నాయి. మహిళా కామ్రేడ్స్ ను సామూహిక అత్యాచారాలు చేసి హత్య చేస్తున్నాయి. అందుకే ఈ యుద్ధాన్ని నరసంహారం (జీనోసైడ్) అంటున్నాం. ఈ యుద్ధంలో కేంద్ర ప్రభుత్వం కమాండో బలగాల ముసుగులో భారత సైన్యాన్ని మోహరించింది. విప్లవోద్యమ ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించకుండానే అంతర్గత భద్రత కోసం సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగ వ్యతిరేకం. కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించి గానీ, ప్రకటించక గానీ స్వంత దేశ ప్రజలపై సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగపు మౌలిక భావనలకే వ్యతిరేకం. సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడీ, పీడనలను సుస్థిరం చేయడం కోసమే, 'హిందూ రాష్ట్ర ఏర్పాటు కోసమే బీజేపీ పాలిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. దోపిడీ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ఇతర రాజకీయ పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించ తలపెట్టిన 'వికసిత్ భారత్-హిందూరాష్ట్ర' ఎలా ఉంటుందనేది కగార్ యుద్ధం ద్వారా స్పష్టమవుతోంది. అది ఆదివాసుల, పేదల రక్తపుమడుగుల పునాదులపై నిర్మాణమవుతోంది. అది రేపు దేశంలోని రైతాంగపు భూముల్ని, ప్రాకృతిక వనరులను, మార్కెట్ ను, ప్రభుత్వ రంగ సంస్థలను దేశ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెడుతుంది. మతమైనారిటీలపై వివక్షతను రాజ్యాంగబద్ధం చేస్తుంది. సమాఖ్య వ్యవస్థను నాశనం చేసి నియంతృత్వ కేంద్ర ప్రభుత్వాన్ని (ఆటోక్రటిక్ యూనిటరీ స్టేట్ ను) నిర్మిస్తుంది. తూర్పు, మధ్యభారతంలో మా పార్టీ నాయకత్వంలో ఆదివాసులు, వారితోపాటు తరతరాలుగా నివాసముంటున్న గైరాదివాసీ పేద ప్రజానీకం తమ జల్, జంగల్, జమీన్ పై అధికారం కోసం, స్వయంపాలన (అటానమి) కోసం. తమ సంస్కృతి - సాంప్రదాయాల రక్షణ కోసం, తమ మాతృ భాషల రక్షణ కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం మొత్తంగా సామ్రాజ్యవాద, దళారీ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థను కూలదోసి సమసమాజ స్థాపన కోసం పోరాడుతుంటే బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ప్రజాపోరాటాలను నిర్మూలించడం కోసం తూర్పు, మధ్యభారతంలో కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడీ, పీడనల నుండి దేశంలోని పీడిత ప్రజల, పీడిత సాంఘిక సముదాయాల, పీడితజాతుల విముక్తి కోసం మా పార్టీ పోరాడుతుంటే ఆ పోరాటాలను అణచివేయడానికి పట్టణాల్లో, మైదానాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయుధ పోలీసు బలగాల్ని, ఎన్ఐఏ లాంటి ఇంటలిజెన్స్ ఏజెన్సీలను ఉపయోగించి పోరాడే ప్రజానీకంపై దాడులు చేస్తున్నాయి. ప్రజాపక్ష మేధావులపై భీమాకోరేగావ్ కుట్ర కేసును మోపి జైళ్లో బంధించాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే, దేశంలోని సకల పీడిత ప్రజలపై, పీడిత సాంఘిక సముదాయాలపై, పీడిత జాతులపై సామ్రాజ్యవాదులు, దళారీ పెట్టుబడిదార్లు, భూస్వాములు సాగించే దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా మా పార్టీ పోరాడుతుంటే, ఈ దోపిడీ పాలకవర్గాల దోపిడీ, పీడనలను సుస్థిరం చేయడానికి బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజలపై కగార్ పేరుతో యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ పేరుతో ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలీ), ఒడిశా, ఝార[illegible]ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చేస్తున్న హత్యాకాండలను, నరసంహారాన్ని (జీనోసైడ్) ను నిలిపివేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును ఆపివేయాలని ప్రతిపాదిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలపై

సానుకూలంగా స్పందిస్తే మేం తక్షణమే కాల్పుల విరమణ ప్రకటిస్తాం.మేము చేస్తున్న ఈ ప్రతిపాదనల ఆధారంగా శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుక రావాలని శాంతి చర్చల కమిటీకి,

దేశంలోని ప్రజాపక్ష మేధావులకు, రచయితలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు, హక్కుల సంఘాలకు, ఆదివాసీ, దళిత సంఘాలకు, విద్యార్థి-యువజనులకు, పర్యావరణ కార్యకర్తలకు తదితరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో, నగరాల్లో, జిల్లా, తాలూకా కేంద్రాల్లో, యూనివర్సిటీల్లో ప్రచార క్యాంపెయిన్ ను చేపట్టాల్సిందిగా కోరుతున్నాం. అని అభయ్ పేరిట పత్రికా కార్యాలయాలకు లేక విడుదల అయింది.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

### 11వ వార్డులో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల వద్ద సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.

దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నాం అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ ఎంపీటీసీ నజ్మా కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీద్ , జావిద్, మోహిన్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దస్తగిరి, వడ్త్య దేవేందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,కొండ్ర శ్రీశైలం యాదవ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,మాజీ పట్టణ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, సీనియర్ నాయకులు తిపార్థి రుక్మా రెడ్డి, శిరందాష్ కృష్ణయ్య,కౌన్సిలర్లు తాస్కిన సుల్తానా,పొన్నబోయిన సైదులు,జయ ప్రకాష్, తౌఫీక్,డీలర్ల సంఘం అధ్యక్షులు శంకర్ నాయక్,శ్రీనివాస్,డీలర్లు సురేష్ కుమార్,శ్రీను, దేవ, మాజీ సర్పంచులు లక్ష్మణ్ నాయక్, అగ్రికల్చరల్ ఏడి శ్రీలక్ష్మి, ఎంపిడిఓ డానియల్, తహసీల్దార్ సంతోష్ కుమార్,డిటిసిఎస్



హన్మంతు శ్రీనివాస్ గౌడ్,యూత్ నాయకులు అమీర్, వెంకటేష్, యువ నాయకులు అశోక్ గౌడ్,బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,లబ్దిదారులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌లో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

కూకట్ పల్లి ఏప్రిల్ 3 నీలగిరి వార్త

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గ్రామ విధుల్లో పర్యటించారు. కార్యక్రమ సందేశాన్ని ప్రజలకు, నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ మరియు రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని, ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం కార్యక్రమాలు జరుపుకుంటున్నామని,గ్రామంలో గ్రామ మండల నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించాలని ఆయన అన్నారు.

భద్రకాళి చెరువు పనుల పరిశీలన

భద్రకాళి చెరువు పూడికతీత పనులను కుడా పివో అజిత్ రెడ్డి మరియు ఈఈ భీంరావు గార్లతో కలిసి పరిశీలించి మాట్లాడుతూ మట్టి తరలింపు ప్రక్రియను అధికారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు అర్షం అశోక్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు సంగీత మహేందర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కిన్నెర ప్రేమ్ చంద్ పిఎసిఎస్ డైరెక్టర్ సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ ఉడుత రాజేందర్ మాజీ ఎంపీటీసీ అర్షం వరుణ్ గాంధీ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు పోనుగోటి సత్యనారాయణ వక్కల కుమార్ తదితర మండల గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలి



**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఏప్రిల్ 3:**
నారాయణఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి సంవత్సరం అయిన ఇంతవరకు ఎవరు కూడా శ్రద్ధ చూపడం లేదని కంగ్టి మండలం తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ అన్నారు గురువారం నారాయణఖేడ్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు జహీరాబాద్ యంపి సురేష్ షెట్కా రు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డిలు , శ్రద్ధ తీసుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులను వెంటనే బర్తీ చేయాలని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల గురించి శ్రద్ధ చూపడం లేదన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు అంజయ్య, ఏరోళ్ళ మొగ్గులయ్య, చిన్న సాయిలు, జైపాల్, డేవిడ్, మైత్రి సాయిలు, రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

### ముఖ్య అతిథి కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి మీసాల చంద్రయ్య





**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 03:**
మెదక్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధానమంత్రి భారత రత్న అటల్ బీహారి వాజ్ పాయ్ ఆదర్శ ప్రియుడని పోక్రన్ విషయంలో వెనుక అడుగు వెయ్యకుండా ప్రపంచ దేశాలు నివ్వరపోయాయన్నారు.నిర్ణయం తీసుకున్న ఘనత దివంగత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజపేయి అని గర్వంగా చెప్పొచ్చని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి మీసాల చంద్రయ్య,బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధ మల్లేష్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజిపేయి శత జయంతి వేడుకల సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రములోని బీజేపీ కార్యాలయంలో వాజపేయి జ్ఞాపకర్థం ఫోటో ఎక్సిబిషన్ ప్రదర్శన చేశారు.మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి బావి తరాలకు తెలియాలని అన్నారు.నియోజకవర్గంలో ప్రతి రేషన్ దుకాణాన్ని బిజెపి కార్యకర్తలు సందర్శించాలని ఆ న్నారు.వారి చేతుల మీదుగా మెదక్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కోసం అలుపెరుగని కృషి చేసిన నాయకులను పిలిచి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో గౌరవంగా సత్కరించారు. అనంతరం మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ నీతి నిజాయితీ గల ఏకైక బిజెపి పార్టీ అని అన్నారు. బిజెపి పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం కలుగుతుందని అవకాశాలు కూడా ప్రతి ఒక్కరికి అందుతాయని స్పష్టం చేశారు.వాజ్ పేయి రాజకీయ చరిత్ర గురించి మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి పార్టీలో సువర్ణ అక్షరాలతో నీకించబడిన పార్టీగా నిర్వహించబడిన ఏకైక వ్యక్తిగా అటల్ బిహారీ వాజ్పేయి ఉన్నాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సర్దన గౌరవరం నర్సింగరావు,మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్,మధు,ఈర్ల రంజిత్ రెడ్డి,గడ్డం కాశీనాథ్,అడ్వకేట్ సుభాష్ చంద్ర బోస్ గౌడ,సత్యపాల్ రెడ్డి, మధు,జిఎల్ఆర్ శ్రీనివాస్,శివ,ప్రభు,శ్రీను తోపాటు జిల్లాలోని మండలాల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఆర్టీసీ నూతన డిఎం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి ఆర్టీసీ డిఎంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న కరుణాశ్రీ గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. గతంలో పరిగే ఆర్టీసీ డిఎంగా పనిచేసే బదిలీపై కామారెడ్డి ఆర్టీసీ డిఎం గా పదవి బాధ్యతలు చేపట్టారు.

# రాజంపేట తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి ఆరోపణలు?

### సర్టిఫికెట్ల కోసం డబ్బులు వసూలు?





**బిక్కనూర్ (రాజంపేట) ఏప్రిల్ 3 (నీలగిరి వార్త)**
ముడుపులు అందితేనే డిజిటల్ సంతకాలు లేదా.. సర్టిఫికెట్ పెండింగ్? రాజంపేట తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి, అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. భూమి సంబంధిత పత్రాలు, కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చేవారి నుంచి అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. “చేతులు తడపకపోతే ఏ పనీ జరగడం లేదు” అని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, గత ప్రభుత్వ హయాంలో దేవాలయ భూములు, ప్రభుత్వ భూములు అక్రమంగా కబ్జా చేయబడ్డాయి. తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయాలకు అనుకూలంగా డమ్మీ పాస్‌బుక్కులు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు నిరుద్యోగ యువత, రైతులు సర్టిఫికెట్ల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా, అధికారుల నిర్లక్ష్య వైఖరితో సమస్యలు ఎదుర్కొంటున్నారు. రాజకీయ నేతల సూచన మేరకు కొందరికి వెంటనే సర్టిఫికెట్లు మంజూరవుతున్నాయి, కానీ సామాన్య ప్రజలకు మాత్రం నెలల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న నాయబ్ తాసిల్దార్ సంతోష్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. “సర్టిఫికెట్ల విషయంలో సహకరించకపోతే సంతకం చేయనని, అవసరమైన లావాదేవీలు పూర్తయిన తర్వాతే పని జరుగుతుందని” పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఓల్డ్ పానీలు, క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ల జారీ విషయంలో తీవ్రమైన అవినీతి జరుగుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో నాయబ్ తాసిల్దార్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని యువత, రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అవినీతి ఆరోపణలపై అధికారులు ఇప్పటి వరకు స్పందించలేదు. ప్రజల ఆందోళనలు, ఉన్నతాధికారులు త్వరలోనే చర్యలు తీసుకోవాలని బాధితులు ఆశిస్తున్నారు. ప్రజలకు న్యాయం జరిగేలా వెంటనే జిల్లా కలెక్టర్ దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై డిప్యూటీ తహసిల్దార్ సంతోష్ వివరణ కోసం పత్రిక రిపోర్టర్ గత వారం రోజులుగా ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వక దాటవేయడం ప్రజల్లో మరింత ఆవేదన వ్యక్తం అవుతుంది.

# శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నివాళులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో గురువారం దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, బానిస బంధాల నుంచి , వెట్టి చాకిరి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.నైజాం కుట్రలతో చిందిన దొడ్డి కొమరయ్య రక్తంతో తెలంగాణ రక్త సిక్తమైందని, బాంచెన్ దొర కాల్ మొక్తా అంటూ దొర పెత్తనంలో నలిగిన వాళ్లను బందూకులు చేత బట్టి పోరాడే దిశగా నడిపించిన ధీరుడు కొమురయ్య అని కొనియాడారు.

దాష్టికాలను భరించలేక..



నిజాం పాలన సమయంలో నల్గొండ జిల్లాలో భాగంగా ఉన్న కడివెండిలో పేదలు, సామాన్యుల బతుకులు, భూమి, పంట, పశువులు, పారే నీళ్లపైనా జనాలకు హక్కులు ఉండేవి కావు. పటేల్, పట్వారీల దుర్మార్గాలతో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని ప్రజలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటాలకు కడవెండిలో నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ దాష్టికాలకు స్వస్తి పలికేందుకు పీడిత ప్రజలు ఎర్ర జెండా నీడలో పోరు బాట పట్టారు. భూమి కోసం.. భూక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం.. ఆనాడు కడవెండి లో అంకురార్పణ జరిగిన పోరాట చరిత్ర ప్రపంచంలోని పీడిత ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చింది. 19 సంవత్సరాల వయసులో 1946 జూలై 4 న గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ఆంధ్ర మహాసభకు జై అంటూ నినాదాలు చేసే క్రమం లో కాల్పులు జరిపిన క్రమం లో ముందు వరుసలో ఉన్న కొమురయ్య పొట్టలో బుల్లెట్లు దుసుకెళ్లాడంతో ఆ మహనీయుడు నేలకొరిగాడు.
తెలంగాణకు స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తిని రగిలించిన దొడ్డి కొమురయ్య.దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) విక్టర్ గారు , అడిషనల్ కలెక్టర్ ( ఎల్ బి ) చందర్ నాయక్ , వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని స్రవంతి, సహాయ వెనుక బడిన అభివృద్ధి అధికారి చక్రధర్ గారు మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ నరేష్, పవన్, స్వప్న, సునీత, రాజేశ్వర్ మిగతా ఆఫీస్ సిబ్బంది గొల్ల కురుమలు సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

### మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి.



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**
ఎల్లారెడ్డి మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన పరందములు కొడుకు పుట్టు పంచలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో మార్కెట్ కమిటి చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డిమాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై పిల్లలను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయనతోపాటు మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సాయిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మదనన్న మాట- కుర్మ సాయిబాబా బాట



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
ఎల్లారెడ్డి మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన పరందా ములు కుమారులు హర్షవర్ధన్,సాత్విక్ పుట్టు పంచలు వేడుకకు హాజరైన ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా కళ్యాణి మాజీ %వఇ% ఎంపీటీసీ శ్రీనివాసులు కళ్యాణి గ్రామ కమిటీ అధ్యక్షులు సంజీవులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నాయకులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణాలపై ప్రత్యేక దృష్టి. జాతీయ రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు అనుమతి లేకుండా పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవు.మైనర్ డ్రైవింగ్ మరియు రాష్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు.జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర గురువారం నాడు జిల్లా కార్యాలయాల సముదాయం లోని మిని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల ఉన్నత అధికారులతో పాటు నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి ఇంజనీర్ మరియు పంచాయతీ రాజ్ రోడ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.
ఏదైతే మూలమలుపు కన్న ముందే ఇండికేషన్ రేడియం స్టిక్కర్ అతికించడం వల్ల డ్రైవర్ జాగ్రత్త పడి రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని, రోడ్డు ప్రమాదాల తగ్గించేందుకు ప్లాన్ ఆఫ్ యాక్షన్, లక్ష్యం పెట్టుకొని పని చేస్తే తప్పకుండా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇకపై ప్రతి వాహన దారులు కూడా స్వతహాగా రోడ్డు భద్రత



నియమ నిబంధనలను పాటిస్తూ అదేవిధముగా పరిమితి వేగమును మించకుండా ప్రయాణం చేస్తూ సురక్షితముగ గమ్యములకు చేరే విదముగా ప్రయాణించగలరు. ఇలా చేసినచో తనతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చేసినవరము అవుతాము అని తెలియజేశారు.
ఈ సమావేశంలో చైతన్య రెడ్డి ఏఎస్పి కామారెడ్డి, ఆర్టీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటిండెంట్ హన్మంతు రావు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి ఇంజనీర్ మరియు పంచాయతీ రాజ్ రోడ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందజేస్తున్నాం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియాన్ని చౌక ధార దుకాణాల ద్వారా అందజేస్తున్నామని గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో చౌక ధార దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 47% సన్నబియ్యాన్ని పంపిణీ చేశామని, రామారెడ్డి లో 70% పంపిణీ పూర్తయిందని తెలిపారు. లబ్దదారులతో నేరుగా మాట్లాడామని, సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రేషన్ షాపులో నాణ్యత, తూకంలో వ్యత్యాసం ఉంటే వెంటనే సివిల్ సప్లై అధికారులను సంప్రదించాలని ప్రజలకు ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్, డిపిఓ మురళి, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎమ్మార్వో ఉమలత, ఎంపీడీవో తిరుపతి, ఆర్ ఐ రవి కాంత్, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కృషి




### వేములవాడ విలీన గ్రామమైన 5, 6 వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పాదయాత్ర

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ విలీన గ్రామమైన 5 .6 వార్డులలో జై భీమ్ జై బాపు జై సమిధన్ పాదయాత్రను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ అవేజ్ వేములవాడ ఇన్చార్జ్ చంద్రకళ మాట్లాడుతూ బిజెపి టిఆర్ఎస్ లు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నాయని వారన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బిజెపి, టిఆర్ఎస్ రెండూ ఒకటేనని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అధికార ఖర్చు 15 నెలల అవుతుంది 15 నెలల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు ప్రతి పేదవాడికి అన్ని సంక్షేమ పథకాలు అందాలని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వారన్నారు. ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందిస్తున్న ఘనత ఈరోజు కాంగ్రెస్ పార్టీ అని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను వారిని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ నాయకులు కూరగాయల కొమురయ్య చిలువేరి శ్రీనివాస్ బొజ్జ భారతి నాగుల విష్ణు అన్నారం శ్రీనివాస్ పీర్ మహ్మద్, నాగుల రాము పుల్కం రాజు ముప్పిడి శ్రీధర్ కోయల్ కార్ మస్తాన్ అరుణ్ తేజ చారి అంబాటి చందు కొలకాని రాజు అప్పనపల్లి నరేష్ కొక్కుల బాలు నేరెళ్ల శ్రీధర్ షాహిద్ మైలారం రాము కుమ్మరి శేఖర్ తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మదను మోహన్



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
ఎల్లారెడ్డి నియోజకవర్గం ఈరోజు సదాశివనగర్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ . ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమేనని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని పేర్కొన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం గారు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు .

# ధనికులు తినే సన్నబియ్యం ఉచితంగా పేదలకిస్తున్నాం : ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి






తాండూరు / నీలగిరి వార్త ప్రతినిధి :

ధనికులు తినే సన్నబియ్యం ఉచితంగా పేదలకిస్తున్నామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు రాజీవ్ కాలనీ, 17వ వార్డు పాత తాండూరులో ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు.స్థానిక నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. తాండూరు నియోజకవర్గంలో 2,31,260 మంది లబ్ధిదారులకు నెలకు దాదాపు 1500 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతి నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం అందించడం జరుగుతుందని వివరించారు. త్వరలో సన్నబియ్యంతో పాటు 9 రకాల సరుకులతో కూడిన రేషన్ కిట్లు ప్రభుత్వం ప్రారంభించబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్‌లో గోల్డెన్ జూబ్లీ భవన ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహింపు



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త


హైదరాబాద్, ఏప్రిల్ 3, 2025: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) క్యాంపస్‌లో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభోత్సవం ఈరోజు ఉదయం 9:16 గంటలకు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జేఎన్టీయూహెచ్ వైస్-చాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.భవన ప్రారంభోత్సవం అనంతరం గౌరవ వైస్-చాన్సలర్ సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఈ భవనం విద్యార్థులకు అధునాతన సౌకర్యాలను అందించడంతో పాటు, స్టార్టప్‌లు, ప్లేస్‌మెంట్ సెల్, పరిశోధన కార్యకలాపాలకు కేంద్రంగా మారనుందని తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, అనుబంధ విభాగాల డైరెక్టర్లు, యూనివర్సిటీ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధన బోధనేతర సిబ్బంది, ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, జేఎన్టీయూహెచ్ క్యాంపస్ ఉద్యోగ సంఘాలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కిగౌడ్



ఎల్బీనగర్ నీలగిరి వార్త ( ఏప్రిల్3)

టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ , మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్యాల కారణం నృత్యం ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం మధుయాష్కి గౌడ్ గారిని సంప్రదించారు. స్పందించిన ఆయన మంత్రి శ్రీధర్ బాబు గారి ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయించారు. ఈ మేరకు మన్సూరాబాద్ కు చెందిన తంగేళ్ల పవన్ (రూ.35,000/-), బి.యన్.రెడ్డి నగర్‌కు చెందిన చింతకాయల ఆంజనేయులు (రూ. 60వేలు), లింగోజిగూడ మారుతి నగర్‌కు చెందిన తిప్పర్తి అనసూయ (రూ.59 వేలు) , లింగోజిగూడ ధర్మపురి కాలనీ చెందిన గోరంట రాజేంద్రప్రసాద్ (రూ.85 వేలు), బాలాపూర్ కు చెందిన తాళ్ల అశోక్ కుమార్ గౌడ్ (రూ.60 వేలు) , సరూర్నగర్ వైశాలి నగర్ కు చెందిన అన్నం తరుణ్ రెడ్డి ( రూ. 60 వేలు) లకు చెక్కులను మధుయాష్కీ గౌడ్ గురువారం వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండతో ఎంతోమంది పేదలకు వైద్య సహాయం అందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.



# భాగ్యనగరమునకు చెందిన గాయకునికి ఘన సత్కారం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో నగార సాంస్కృతిక సేవా సంస్థ కమిటీ సభ్యులు జవాది రవి జి లక్ష్మణ్ కుమార్ తడికల నరేష్ తడికల లాలయ్య ఆధ్వర్యంలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయ ప్రాంగణంలో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు పంచాంగ శ్రవణం ఉత్తమ రైతులకు సన్మాన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భాగ్య నగరానికి చెందిన అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు స్వరశ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు బృందం చే ట్రాక్ సింగింగ్ కార్యక్రమం ఆద్యంతం శ్రోతలను అలరించింది కొండలరావు గ ఆనంది లక్ష్మి గుం గుమాయించు కొంచెం పాటకు ప్రేక్షకులు చప్పట్లతో ప్రాంగణం మారుమ్రోగింది అనంతరం స్వర డాక్టర్ కొండలరావు ఆనందలక్ష్మి కి శలవులతో సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు కొండల్ రావు మాట్లాడుతూ ఈ సన్మానం పొందడం సాక్షాత్తు ఆ సీతారాముల ఆశీస్సులు పొందినట్టేనని భావిస్తున్నానని చెప్పారు ఈ కార్యక్రమంలోమిగతా కమిటీ సభ్యులు





ముత్యాలరావు పెద్దిరెడ్డి సిహెచ్ వీరభద్రం కుమార్ రత్నాజీ సతీష్ సి ఎల్ నారాయణ శంకరాచారి పాల్గొన్నారు.

# కంచ గచ్చిబౌలి స్థల వివాదంపై సుప్రీం కోర్టు తాత్కాలిక బ్రేక్స్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హైదరాబాద్: ఏప్రిల్ 03 కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వేలం వివాదంలో కీలక పరిణా మం చోటుచేసుకుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీని ఆనుకుని ఉన్న ఈ భూములను వేలం వేయాలనే తెలంగాణ ప్రభుత్వంపై యూనివర్శిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లతో పాటు సామాజిక వేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వివాదం సుప్రీం కోర్టు వరకు వెళ్లడంతో దేశ అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ఈ భూము ల్లో చెట్లు కొట్టేస్తుండటంపై సుప్రీం కోర్టు తాత్కాలిక స్టే విధించింది. ఈ భూముల వివాదంపై పూర్తి నివేదిక అందించాల్సిందిగా తెలంగాణ హై కోర్టును ఆదేశించింది.

గురువారం మధ్యాహ్నం 3.30 గంటల్లోపు ఘటన స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించాల్సిం దిగా సుప్రీం కోర్టు తెలం గాణ హై కోర్టు జుడిషియల్ రిజిస్ట్రార్ కు ఆదేశాలు జారీచేసింది. 3.45 గంటలకు ఈ పిటిషన్ పై మరోసారి విచారణ చేయనున్నట్లు సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. జస్టిస్ బి.ఆర్.గవాయి, ఏ.జి. మసిలతో కూడిన ధర్మాసనం ఈ తాత్కాలిక స్టే ఉత్తర్వులు జారీ



చేసింది. తదుపరి ఆదేశాలు వెలు వడే వరకు కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంతంలో చెట్లు కొట్టడానికి వీల్లేదని చెబు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శిని కూడా సుప్రీం కోర్టు ఆదేశించింది. 8 రకాల జీవరాశులకు కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంతం ఆవాసంగా ఉందని కోర్టు దృష్టికి వచ్చిందనే విషయాన్ని కూడా ధర్మా సనం ఈ ఆదేశాల్లో పేర్కొంది.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

మల్కాజిగిరి డివిజన్ బాల సరస్వతి నగర్ లో గల శ్రీ ఆత్మ లింగం మహా గణపతి దేవస్థానంలో ఏప్రిల్1 మంగళవారం మొదలుకొని ఏప్రిల్ 3గురువారం వరకు అరుణాచలేశ్వర మరకత శివలింగ,పాలరాయి శివలింగ బాల త్రిపుర సుందరి మాతృదేవత,శ్రీ బాల సుబ్రహ్మణ్య స్వామి నూతన దేవి దేవతల ఉపాలయాల దేవీ దేవతల విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది.మంగళవారం రోజున మంగళ వాయిద్యా గోపూజ,శ్రీ గణపతి పూజ స్వస్తి పుణ్యవచనము, రక్షాబంధనము,దీక్షాధారణ పంచగవ్య ప్రాశన, యాగశాల ప్రదేశము,అఖండ దీపాస్థాపన, అంకురారోహణ, జలధివాసము హారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి.

బుధవారము స్థాపిత దేవతార్చన,స్థాపిత దేవత హెూమాలు మహా స్నపనము,చండీ హెూమము,ఫలపుష్ప శయ్యాదివాసము, రాజుపచార పూజ హారతులు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఘట్టము గురువారం స్థాపిత దేవతార్చన , హెూమాలు, గర్తన్యాసము, బీజన్యాసము, రత్నన్యాసము, ధాతునాసనములు అనంతరము రోహిణి నక్షత్రయుక్త మేష లగ్న పుష్క రాంశ సుమూర్తమున శ్రీ శ్రీ శ్రీమాన్ హంపి విరుపాక్ష విద్యా భారతి తీర్థ స్వామి, శ్రీదేవి ఉపాసకులు శ్రీశ్రీ చిట్టి పెద్ది రామశర్మ వైదిక పర్యవేక్షణలో బ్రహ్మ శ్రీ ఆర్ శివ కార్తిక్ శాస్త్రి బ్రహ్మత్వమున బ్రహ్మశ్రీ మీ స్థల శివరామకృష్ణ వేదిక నిర్వహణ మహోత్సవ సుమూత్రమున యంత్ర



ప్రాణ ప్రతిష్ట జరిగింది.అనంతరం అళాన్యాసము,నేత్రో న్మీలనము, భక్తులకు సందర్శనాభాగ్యము,మహా పూర్ణాహుతి తదనంతరం భక్తులకు ఆశీర్వవచన లతోపాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. గురువారం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని దేవీ దేవతలను దర్శించుకుని అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బి వెంకటేశ్వరరావు,ఆలయ కమిటీ వారు పివిఎల్ కాంతారావు,పివి కృష్ణమూర్తి, సంజీవ్ కుమార్,రాధాకృష్ణ, ఉమామహేశ్వరరావు, సుందర్ రావు,యాదగిరి గౌడ్, సుందర్ రావు,కృష్ణారెడ్డి, వేణుగోపాల్ పటేల్,వెంకటేష్ గౌడ్, జూలూరి శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ మనోహర్, సారా మహేష్,,డి మహేష్,దినేష్, లింగం,సాయి,లక్ష్మీ ఎలైట్ విల్లాస్ వంపుగూడ వాస్తవ్యులు తదితరులు పెద్ద ఎత్తున కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చెప్పినవన్నీ మాయమాటలే...

## మ్యానిఫెస్టోలు చిత్తు కాగితాలే.... సంచలన వ్యాఖ్యలు చేసిన కేటీఆర్..



కూకట్ పల్లి ఏప్రిల్ 3 నీలగిరి వార్త

ఢిల్లీ పార్టీల మ్యానిఫెస్టోలు చిత్తుకాగితంతో సమానమని, అడ్డదారిలో అధికారంలోకి రావడానికి అందులో చెప్పేవన్నీ మాయమాటలేనని ముఖ్య మంత్రి మరోసారి నిరూపిం చారు. అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాం గ్రెస్ అధికారంలోకి వస్తే ఫ్రీ ఎల్.ఆర్.ఎస్. అని మభ్యపెట్టి, గద్దెనెక్కగానే నాలుగున్నర లక్షల మంది నుంచి ఏకంగా రూ. 1400 కోట్లను ముఖ్యమంత్రి ముక్కుపిండి వసూలుచేశారు.అని మరో 15,000 కోట్ల ప్రజాధనాన్ని లూటీచేసి ఖజానా నింపుకునేందుకు గడుపు పెంపు పేరిట మరో ఘరానా దోపిడీకి తెరలేపారు అని ఆయన అన్నారు.నాడు ఉచిత ఎల్.ఆర్.ఎస్. అని హామీ ఇచ్చి జనం జేబులు ఖాళీ చేస్తున్న కాంగ్రెస్ సర్కారు మాట తప్పినందుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి.బీఆర్ఎస్ హయాంలో సంక్షేమం రూపంలో వేల కోట్లు గడప గడపకు చేరితే, కాంగ్రెస్ హయాంలో రివర్స్ గేర్ లో ఇప్పటికే ఆర్థికంగా చితికి పోయిన ప్రజల నుంచి వేల కోట్లు వసూలు చేయడం పేద, మధ్య తరగతి ప్రజలకు వెన్నుపోటుపొడవడమేఅనికేటీఆర్ దుయ్యబట్టారు.

# అమీన్‌పూర్ పిల్లల హత్య కేసు.. తల్లి అరెస్ట్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

అమీన్‌పూర్ పిల్లల హత్య కేసు.. తల్లి అరెస్ట్ తెలంగాణ : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఇటీవల రజిత అనే మహిళ తన ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చంపిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. అయితే పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో తల్లి రజిత తన ప్రియుడి శివతో కలిసి జీవించడానికి పిల్లలు అడ్డుగా ఉన్నారని.. అన్నంలో విషం పెట్టి చంపినట్లు తెలిసింది. దీంతో వారు రజిత, ఆమె ప్రియుడు శివను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# కార్పొరేటర్ సుజాత నాయక్‌కు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- అవమానించినందుకు కాళ్లు కడిగి నెత్తిన పోసుకొని క్షమాపణ కోరాలి
- కేసు నుంచి కాపాడాలని అసెంబ్లీ లాబీలలో సీఎం, మంత్రుల కాళ్లు పట్టుకొని వేడుకుంటున్నాడు
- కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే.. దొంగ చాటున కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటు
- సుధీర్ రెడ్డి పై మధుయాష్కీ గౌడ్ ఫైర్..
- ఈనెల 7న మంత్రి శ్రీధర్ బాబు గారి చేత నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు వెల్లడి..



హయత్ నగర్ నీలగిరి వార్త (ఏప్రిల్3):

హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సహించరానివని.. సుధీర్ రెడ్డికి నీతి, నిజాయితీ సిగ్గు , శరం, లజ్జ ఉంటే సుజాత నాయక్ కాళ్ళు మొక్కి క్షమాపణ వేడుకోవాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధు యాష్కి గౌడ్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలను గౌరవించాల్సిన సంస్కారం , సభ్యత సుధీర్ రెడ్డి కి లేదని విమర్శించారు. గిరిజన మహిళ కార్పొరేటర్ వ్యక్తిత్వాన్ని అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సుధీర్ రెడ్డి ఇప్పటి వరకు క్షమాపణ చెప్పకపోవడం దుర్మార్గమన్నారు. మీ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారు కదా..? ఇలానే ఎవరైనా మాట్లాడితే ఊరుకుంటావా ? అని ప్రశ్నించారు. ఏమాత్రం నీతి , నిజాయితీ ఉన్న సుధీర్ రెడ్డి .. కార్పొరేటర్ కాళ్లు కడిగి నెత్తిన నీళ్లు చల్లుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినందున న్యాయపరంగా పోరాటం ఉంటుందని, పోలీసులు కూడా వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకపోగా.. కాపాడాలని అసెంబ్లీ లాబీలలో సీఎం, మంత్రుల కాళ్ల పట్టుకొని బతిమిలాడుతున్నాడని ఆరోపించారు. సుధీర్ రెడ్డి మాట్లాడిన మాటలు సభ్య సమాజం అసహ్యించుకుంటుందని, ఆయన పార్టీ అధినేత కేసిఆర్ కూడా క్షమించటం లేదని పేర్కొన్నారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి గత బీఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలలో రాని నిధులు .. 15 నెలల తమ రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో వచ్చాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మా ప్రభుత్వం.. నిధులు మంజూరు చేస్తే తట్టుకోలేక, దొంగ చాటున భూములు కబ్జాలు చేసే గల్లీ లీడర్లు, రౌడీ షీటర్లను వెంట వేసుకొని వెళ్లి సుధీర్ రెడ్డి కొబ్బరికాయలు కొడుతూ శంకుస్థాపనలతో డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. మీ తొట్టి గ్యాంగుల ఆటలు సాగవాని హెచ్చరించారు. పార్కులకు తాళాలు వేస్తున్నారని అబద్ధాలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నాడని, పార్కుల పేరుతో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ సంపాదనతో సుధీర్ రెడ్డి వేలకోట్లకు ఎదిగాడని ఆరోపించారు. మలక్ పేట్ లో సుధీర్ రెడ్డి సైకిల్ పై తిరిగే రోజుల్లో, తాను బైక్ పై తిరిగానని.. కానీ అక్రమ సంపాదనతో ఈరోజు సుధీర్ రెడ్డి వేలకోట్లకు పడగలెత్తాడని విమర్శించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో ప్రోటోకాల్ ప్రకారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయని అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా అభివృద్ధి పనులకు తాను సహకరిస్తున్నానని, రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేపట్టాలన్నదే తన ఉద్దేశమన్నారు.

ఈనెల 7న ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవానికి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే కూడా వచ్చి కొబ్బరికాయ కొట్టవచ్చునని పేర్కొన్నారు. అంతేకాని తన జేబులో నుంచి డబ్బులు ఇస్తున్నట్లుగా దొంగ చాటుగా కొబ్బరికాయలు కొట్టి.. చిల్లర రాజకీయాలు చేయవద్దు అని హెచ్చరించారు. మంత్రిగారు హాజరయ్యే రోజున కొబ్బరికాయ కొట్టి ఆ నీళ్లు నెత్తిన చల్లుకొని సుజాత నాయక్ ని క్షమాపణ కోరాలని హితవు పలికారు.

కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర రెడ్డి , బానోతు సుజాత నాయక్ , పీసీసీ సెక్రెటరీ గజ్జి భాస్కర్ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్ , చెన్నగోని రవీందర్ గౌడ్ , శ్రీపాల్ రెడ్డి , శశిధర్ రెడ్డి, మంజుల రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , బుడ్డా సత్యనారాయణ , నేలపాటి రామారావు, గణేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి నికేష్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్ యాదవ్, బండి గారి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం సుజాత రెడ్డి, వసంత, రాజేశ్వరి, రజిని రావు, అనసూయ కవిత, పుష్ప నీలా, మణి శ్రీ, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, భీముడి రామకృష్ణారెడ్డి, కోటగిరి శ్రీనివాస్, చెరుకు భవాని శంకర్, గుర్రం చంద్రశేఖర్, పెద్దలు, విజయ పాల్ రెడ్డి, బోడ రాజశేఖర్, తోకటి కిరణ్, కారుకొండ శివ, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసపథకం దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీవో కె.రమేష్ దీన్ దయాల్

### "ప్రభుత్వ ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి"

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 03



మునగాల:మండలకేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం ద్వారా షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు మైనారిటీ క్రిస్టియన్, వెనకబడిన తరగతుల ఎకనామికల్ బ్యాక్వర్డ్, కులాల అన్ని రకాల వారికి కార్పొరేషన్ వారిగా స్వయం ఉపాధి గురించి, వ్యక్తిగత దరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేసి స్వీకరించబడుతున్నాయని స్థానిక మండలఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హత గల అభ్యర్థులు గ్రామీణ ప్రాంతంలో, ఆదాయం1,50,000 పట్టణ ప్రాంతంలో రెండు లక్షల రూపాయల ఆదాయం లోగా ఉన్నవారు మాత్రమే అర్హత గలవారని, యూనిట్ కాస్ట్ 50 వేల లోగా ఉన్నవారిపై 100% సబ్సిడీ పై 50 వేల నుండి లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ, 10% బ్యాంకులో నుండి 10% బ్యాంకులో నుండి నాలుగు లక్షల వరకు వ్యక్తిగత స్వయం ఉపాధి కార్పొరేషన్ లోన్లు మంజూరు కై యువత 21సంవత్సరంలో నుండి 55 సంవత్సరాల వరకు, నాన్ అగ్రికల్చర్ స్కీమ్ మరియు 21 సంవత్సరంలో నుండి 60 సంవత్సరాలలోపు అగ్రికల్చర్ సెక్టార్ దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా, జత పరచవలసిన డాక్యుమెంట్స్ మరియు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులధ్రువీకరణ, పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పాస్ పుస్తకం, వికలాంగులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్ ఫోటో సైజ్ ఫోటో, వండర్ఫుల్ గ్రూప్ సర్టిఫికెట్, తో ఒక కుటుంబానికి ఒక్క దరఖాస్తు మాత్రమే సమర్పించవలసిందిగా కోరారు, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ హెల్ప్ డెస్క్ ద్వారా, లేదా మీసేవ ద్వారా 14.04.2025 వరకు మీయొక్క దరఖాస్తును సమర్పించవలసిందిగా కోరారు, అంతేకాకుండా స్త్రీలు 25%,సింగిల్ వుమెన్,వితంతువులకు, వికలాంగులకు,5%,వ్యక్తిగత నైపుణ్యం కలిగి ఉపాధి కోరువారు, దరఖాస్తులుసమర్పించగలరు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్ ఓ ప్రకటనలో కోరారు, లబ్ధిదారుల సెలక్షన్ జిల్లాకమిటీ, మండలం ద్వారాఎంపికచేస్తారనిఎంపీడీవో తెలిపారు.

# ఇందిరా ఫెలోషిప్ రాజకీయాల్లో మహిళలకు సముచితమైన స్థానం

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్




దేవరకొండ నీలగిరి వార్త

రాజకీయాల్లో సమాన స్థానాన్ని పొందేందుకు మహిళలు ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమంలో పాల్గొనాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో మాజీ ఎంపిటిసి, ఇందిరా ఫెలోషిప్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్.కె నజ్మా బేగం ఆధ్వర్యంలో ఇందిరా ఫెలోషిప్ మహిళా సాధికారత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళలు సమాన స్థానం పొందేందుకు దేశ భవితవ్యాన్ని రూపొందించేందుకు భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ రూపకల్పన చేశారని వారన్నారు. రాజకీయాల్లో ఆసక్తి కలిగిన మహిళ కార్యకర్తలు రాజకీయరంగంలో మహిళల గొంతులను విస్తృతం చేయడానికి సమాజంలో మహిళలకు అవసరమైన పరివర్తన నడిపించడానికి ఇందిరా ఫిలోషిప్ ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఇందిరా ఫెలోషిప్ ముఖ్య ఉద్దేశం మహిళా సాధికారత ను ముందంజలో ముంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బీబీ ఫాతిమా రషీదా బేగం జహీదాబేగం రహీమా బేగం నజియా రహమతి అనీఫా షిఫా సర్దాన్ .

# కొండ భీమన పల్లిలో చలివేంద్రం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### ప్రారంభించిన ఎంపీడీవో డానియల్




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని కొండ భీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల బస్టాండ్ వద్ద గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రాన్ని దేవరకొండ ఎంపీడీవో డానియల్ ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నిర్వహణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలు రైతులు కూలీలు బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్రామ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

దేవరకొండ నీలగిరి వార్త



భారతదేశ చరిత్రలో 30 సంవత్సరాల వక్స్ బోర్డ్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం నాడు కొండ బండ్లపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీటీసీ చనగోని శివ గౌడ్ జంగిటి మల్లేష్ యాదవ్ కుంభం గిరి పాక నాగేష్ వరికుప్పల వెంకటయ్య అంజి యాదవ్ నెల్లికంటి గోపి జహీర్ ఎండి గంట శ్రీను లక్ష్మణ్ బావోజి జనార్ధన్ చందర్ నాయక్ బాబులాల్ సయ్యద్ నగేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకం

### సూర్యాపేట, తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీని కాపాడే బాధ్యత మాది

### ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోతం రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ,యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఇన్ చార్జి పాలకూర్ల రవికాంత్ గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర యూత్ కమిటీ,మాజీ మంత్రి వర్యులు, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ నాయుడు నేతృత్వంలో నిర్వహించిన మొదటి జిల్లా ఎగ్జిక్యూటివ్ యూత్ కాంగ్రెస్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి పాలకూర్ల రవికాంత్ గౌడ్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్ధవంతంగా చురుకుగా ఉంటారో వారికి రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి యూత్ కాంగ్రెస్ లో కోశాధికారిగా పనిచేశారని, ఆసమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, కెసిఆర్ లు యూత్ కాంగ్రెస్ లో వివిధ హోదాలలో పనిచేశారని అన్నారు. రాంరెడ్డి దామోదర్ కి ఇతర పార్టీ ల నుండి పలుమార్లు ఆహ్వానం వచ్చినప్పటి ఆయన ఏనాడు కాంగ్రెస్ పార్టీ ని వదిలిపెట్టలేదని అన్నారు. యువజన నాయకులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, సోషల్ మీడియా వేదికగా పార్టీకి మద్దతు ప్రచారం చెయ్యాలన్నారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని భావిస్తోంది. పదేండ్ల తర్వాత అధికారంలోకి రావడంతో అధిష్టానం పార్టీకి గత వైభవం తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తో పాటు పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రావ్య రెడ్డి, కరీముల్లా బేగ్, అసెంబ్లీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బంగారు గండి మైసమ్మ విగ్ర ఆవిష్కరణ విజయవంతం చేయాలి

### పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ కుమార్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని తాటి కోల్‌రోడ్‌లో గల అఖిల భారత యాదవ భవనం, మహబూబ్నగర్ రోడ్ లో గల బంగారు గండి మైసమ్మ విగ్రహావిష్కరణ లను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ , నల్లగొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్, అఖిలభారత యాదవ మహా సభ అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, యాదవ సంఘం సంఘం రాష్ట్ర కార్యదర్శి తోడంగి గోవర్ధన్ ,లు యాదవ్ ప్రారంభించనున్నట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం యాదవ సంఘం భవనం ప్రారంభించడంతో పాటు బైక్ ర్యాలీ నిర్వహించి బంగారు గండి మైసమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

# ఓటరు నమోదుకు... మరో ఛాన్స్

### ఏప్రిల్ 1వ తేదీకి 18 ఏళ్లు నిండితే చాలు

### ఆఫ్ లైన్, ఆన్ లైన్ లోను దరఖాస్తులు స్వీకరణ

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:ఏప్రిల్ 03:

మునగాల:ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియ గా మారింది ఇందుకోసం ఏడాదిలో నాలుగు సార్లు ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తోంది. తాజాగా మంగళవారం నుండి ఓటరు నమోదు చేపట్టారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు గతంలో ఓటరు నమోదు ఏడాదికి ఒక్కసారి మాత్రమే అవకాశం ఉంది. తాజాగా కొత్త ఓటర్ల నమోదును జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ నెలలో నమోదుకు అవకాశం కల్పించింది. తాజాగా ఏప్రిల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు బిఎల్ఓ ల వద్ద లభించే దరఖాస్తుల ద్వారా లేదా ఎన్నికల సంఘం వెబ్ సైట్ లో ఆన్ లైన్ లోనే ఓటర్ గా నమోదు చేసుకోవచ్చు ఓటర్ జాబితాలో డబుల్ ఎంట్రీలను తొలగించనున్నారు. ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు, ఓటర్ల బదిలీ, ఓటరు గుర్తింపు కార్డులు, మార్పులు, కుటుంబ సభ్యులందరూ వేరువేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా జాబితాను సవరించనున్నారు.

**స్థానిక ఎన్నికల్లో పెరగనున్న ఓటర్లు**

ఓటర్ నమోదు ప్రక్రియతో త్వరలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెరగనుంది. బోగస్ ఓటర్లు కూడా తొలగిపోనున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత ఓటర్ల నమోదు తో గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక ఎన్నికల ఓటరు జాబితా పెరుగుతుందని భావిస్తున్నారు.

**వివరాల సేకరణ ఇలా...**

ఈ -రిజిస్ట్రేషన్ లేదా దరఖాస్తుదారుల నుంచి వచ్చిన వివరాలను స్వయంగా బిఎల్వోల ద్వారా సేకరిస్తారు.




సేకరించిన వివరాలను ఫారం 9 ద్వారా చేర్పులు, ఫారం 10 ద్వారా అభ్యంతరాలు, ఫారం 11 ద్వారా సవరణలు, ఫారం 11 ఏ ద్వారా బదిలీలు తహసిల్దార్ కార్యాలయంలో అందజేస్తారు.

ఫారం 6 ద్వారా వచ్చిన దరఖాస్తుదారుల అర్హతను పరిశీలించి 2 కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను స్వీకరిస్తారు పూర్తయిన దరఖాస్తులు మళ్లీ ఆర్డీఓ కార్యాలయానికి పంపిస్తారు అక్కడ పూర్తిస్థాయిలో ఎన్రోల్ చేస్తారు

**ఓటరుగా నమోదు చేసుకోవాలంటే...**

18 సంవత్సరాలు పూర్తయిన వారు ఓటరు నమోదు, చేర్పులు, తొలగింపులు, సవరింపులు చేసుకోవచ్చు

నిర్ణీత నమూనాలో ఉన్న ఫారములను ముందుగా నింపాల్సి ఉంటుంది

ఫారం 6: కొత్తగా ఓటర్ల జాబితాలో పేరు చేర్చుటకు దరఖాస్తు

ఫారం 7: ఓటరు జాబితాలో పేరు చేర్చుటకు సంబంధించి అభ్యంతరం తెలపడానికి, జాబితాలోంచి పేరు తొలగించడానికి దరఖాస్తు

ఫారం 8: ఓటరు జాబితాలో సవరణలు చేయడానికి దరఖాస్తుఈ ఫారాలు నింపి సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో లేదా బిఎల్ఓ లకు ఇవ్వాల్సి ఉంటుంది.అర్హత కలిగిన ఓటర్లు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# హెచ్ సి యు భూముల వేలం నిలిపివేయాలి

### స్వేరో స్టూడెంట్స్ యూనియన్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్

నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 03:



గత నెల రోజులుగా హైదారాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసి, ఆ భూమిలోని చెట్లను తొలగిస్తూ వన్యప్రాణులకు నష్టాన్ని కలిగిస్తూ అడవిని విచ్ఛిన్నం చేయడం జరుగుంది.రాష్ట్రంలో వేల ఎకరాలు ఉన్న హెచ్ సి యు సంభందించిన భూమినే వేలం వేయడం సరి కాదు,రేపటి భవిష్యత్తు తరాల విద్యాపరమైన అవసరాలకై అధించాల్సిన భూమిని వేలం వేయడం సరికాదు అని తెలియజేసారు. విద్యార్థి లోకం,యువత మీ పాలనను చూస్తుంది. తక్షణమే ఇట్టి పరమైన ఆలోచనను విరమించుకోవాలని రానున్న రోజుల్లో బుద్ధి చెబుతారని ఆయన డిమాండ్ .

# ఎం.పి.ఓ.డాక్టర్ ధారా శ్రీనివాస్ మృతి బాధాకరం



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల: మునగాల మండల కేంద్రంలో ఎం.పి.ఓ.గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ధారా శ్రీనివాస్ రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందారు, వారి ఆత్మకు శాంతిచేకూరాలని బుధవారం మునగాల మండల కేంద్రంలోని స్థానికమండలపరిషత్ కార్యాలయంలో వారి ఆత్మశాంతి చేకూరాలని,వారిచిత్రపటానికి పూలమాలలువేసి మండల ప్రజాపరిషత్ కార్యాలయం సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు, ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ, కార్యాలయ సిబ్బంది మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీరామ భజన



నీలగిరి వార్త, సూర్యాపేట:-

శ్రీ సీతారామ నవరాత్రోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఉగాది నుండి ప్రారంభమైన శ్రీరామ భజన శ్రీ లలితా సహస్రనామ పారాయణం గురువారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామ భజన, సామూహిక లలితా సహస్రనామ పారాయణాన్ని నిర్వహించారు. భక్తుల నుద్దేశించి శ్రీ సంతోషిమాత దేవాలయ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ మాట్లాడుతూ మార్చి నెల ఆరో తారీకు ఆదివారం శ్రీరామనవమి వరకు సామూహిక శ్రీరామ భజన, లలితా సహస్రనా పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ భజన కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. భగవంతుని నామ సంకీర్తన వల్ల మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బా ప్రకాశరావు, కొత్త మల్లికార్జున్, గోపారపు రాజు, తోట లచ్చయ్య, దేవరశెట్టి సోమయ్య, కర్నాటి సూర్యకళ, బ్రాహ్మణపల్లి శోభ, చింత వెంకన్న, కమటాల వెంకటేశ్వర్లు, పాల్వాయి చలపతి రావు, బ్రహ్మాండ్లపల్లి నాగమణి, పబ్బా ప్రమీల, తాళ్లపల్లి సుగంధ మాల, దుస్సా పుష్ప,భాగ్యమ్మ,పున్నమ్మ, సుధారాణి,భారతమ్మ, మాధవిలత, శశాంక్, సిహెచ్ పద్మావతి, వి లక్ష్మి, గుర్రం పద్మ, మంగమ్మ, ఓరుగంటి జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరా ఫెలోషిప్ దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ ఎంపీటీసీ ఎస్.కె . నజ్మా బేగం

దేవరకొండ నీలగిరి వార్త



ఇందిరా ఫెలోషిప్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జిగా దేవర కొండ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన ఎస్.కె నిరంజన్ సతీమణి మాజీ ఎంపీటీసీ ఎస్.కె నజ్మా బేగం ను ఏఐసిసి నియామకం చేసినట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన ఇందిరా ఫెలోషిప్ మహిళలకు రాజకీయాల్లో సమాన స్థానంతో పాటు లీడర్షిప్ లక్షణాలను పెంపొందించుకు నేటువంటి అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళా సాధికారత వైపు అడుగులు వేయడం కోసం మహిళలను చైతన్యవంతులను చేస్తూ హక్కులను కాపాడుకోవడం తద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు స్థానిక సంస్థల్లో రాణించే విధంగా దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి ఎస్.కె నజ్మా బేగం మాట్లాడుతూ మహిళలను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తుందని అందులో భాగంగా ఇందిరా ఫెలోషిప్ ద్వారా అన్ని రంగాలలో మహిళలు రాణించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ




దేవరకొండ నీలగిరి వార్త

నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని దేవరకొండ ఎంపీడీవో డానియల్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 వరకు ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకున్న పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని తెలిపారు. మండలంలోని గ్రామపంచాయతీల యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చివరి తేదీ ఈ నెల 14 వరకు ఉంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తులు స్వీకరించడం కోసం ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా




నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 03:

మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు యువతేజం కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5న జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా జాబు మేళ ను అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు కోరారు.

